# "గీతాజ్యోతి"

ఈ మానవ శ్రేయస్సు దృష్ట్యా గీతాజ్యోతి రెండు సూత్రాలను తయారు చేసింది.

1. స్వీయ ఆరాధన- సర్వ ఆదరణ (Worship your own and Respect all)
2. మాధవ సేవగ సర్వప్రాణి సేవ (Serve all beings as service to God)

మనిషి మనస్సులలో పరిపక్వ దశలు వేరువేరుగ ఉంటాయి. దానిని బట్టేగద " పుర్రెకో బుద్ధి- జిహ్వకో రుచి" అనే నానుడి బయలుదేరింది! ఒకే రుచిని అందరి మీదా రుద్దడం లేదుకదా! ఎవరికి తగ్గట్టు వారుంటారు. అందరూ కలసి జీవిస్తారు. ఇదే ఆధ్యాత్మికరంగంలో గూడ సూత్రం కావాలి. ఓరూపంలో, పేరుతో దైవాన్ని నేను ఆరాధిస్తూ ఉంటాను. నీవు మరో రూపం, పేరుతో ఆరాధిస్తావు. నా దేవుణ్ణి నేను, నీ దేవుణ్ణి నీవూ ఆరాధించుకొందాం! నీ దేవుణ్ణి నేను ఆదరిస్తాను. నా దేవుణ్ణి నీవూ ఆదరించడం నేర్చుకో! ఒకటేనని మాటలాడడం, కలిపేస్తాననడం, లేద ఒకరిని అనాదరించి, అవమానించడం ఇద్దరికీ ప్రమాదకరము సుమా! ఇద్దరం కలిసి సమాజ రూపంలో ఉండే దైవాన్ని ఆరాధిద్దాము. మతమూ అంతే. నా మతాన్ని ఆరాధిస్తాను నీ మతాన్ని ఆదరిస్తాను. అన్నీ ఒక్కటే అంటూ అర్థం లేని ఏకతావాక్యాలు వల్లె వేయకు. ఇద్దరమూ కలసి సమాజ శ్రేయస్సనే మతానికై పరిశ్రమిద్దాం! ఇది అర్థంకావడం తక్షణ కర్తవ్యం. ఇది అన్ని మతాలవారికీ తెలియవలసి ఉంది. మనల్ని పరిపాలించే రాజకీయనేతలకు మరీ ముఖ్యంగా తెలియవలసి ఉంది. ఈ దిశలో ఆలోచనా ధోరణి మారవలసిన అవసరం, ఈ మానవజాతి శ్రేయస్సు దృష్ట్యా, తక్షణం జరగాలి. అందుకే "స్వీయ ఆరాధన సర్వ ఆదరణ"

అలాగే సర్వప్రాణులలో మాధవుడున్నాడని కద వేదాలు చెపుతున్నాయి! అలాంటప్పుడు ఏ ప్రాణికి సేవచేసినా, అది ఆవైనా, గేదైనా, పక్షి అయిన వృక్షమైనా అందులోని మాధవుడు అందుకుంటాడు, ఆనందించి అనుగ్రహిస్తాడుగూడ

అందుకే " మానవసేవయే... అనేదాన్ని సంస్కరించుకొని సర్వప్రాణులకూ చేసేసేవను మాధవుని సేవగానే భావించాలనేది మనకందరకూ అవగాహన కావాలి. ఆ దిశగ మానవజాతి కదలాలి. ఈ రెండు నానుడులతో రెండు స్టిక్కర్లు " గీతాజ్యోతి" అందిస్తోంది. వాటిని అందుకుందాం! అందరికీ

అందిందాం! ఇది ప్రధానమైన అంశం.